RNI-TELTEL/2017/72695
1 జూలై 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్
సంపుటి : 6, సంచిక :116
ఎడిటర్: ఎన్ సీ శేఖర్
వెల: 4 రూ/.
Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కోర్టులో సీబీఐ సప్లిమెంటరీ చార్జ్‌షీట్



హైదరాబాద్(శుభ తెలంగాణ): మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నాంపల్లి కోర్టులో ఈ కేసుకు సంబంధించి సీబీఐ సప్లిమెంటరీ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఇందులో కీలక వ్యక్తుల పేర్లున్నట్లు సమాచారం. మరోవైపు ఈ కేసులో నిందుతులకు నాంపల్లి కోర్టు 2023 జూలై 14వరకు రిమాండ్ ను పొడిగించింది. మరోవైపు నేడు సీబీఐ కోర్టులో

వివరాలు 2లో..

## మోదీ ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతికి ఉద్ధవ్ థాకరే మద్దతు



- దేశ ప్రజలందరికీ.. కుల, మతాలకు అతీతంగా ఒకే చట్టం వర్తింపజేసే ఉమ్మడి పౌర స్మృతి వివరాలు 2లో..
- మోదీ ప్రభుత్వ ప్రతిపాదనకు ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతు
- మద్దతిస్తాం.. కానీ డ్రాఫ్ట్ వచ్చాక తుది నిర్ణయమన్న సంజయ్ రౌత్



# పోడు పోరు కేసులు ఎత్తేస్తాం



### తెలంగాణ వచ్చాక పేదల బతుకుల గురించి ఆలోచించి చాలా కార్యక్రమాలు తెచ్చామన్న కేసీఆర్

### 4 వేల గిరిజన గూడేలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామన్న సీఎం

### ధరణి వల్లే రైతుబంధు, రైతుబీమా : కేసీఆర్

హైదరాబాద్ :గిరిజనులపై పెట్టిన పోడుభూముల కేసులు అన్నీ కొట్టేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఇకవారిపై ఎలాంటి కేసులు ఉండవన్నారు. కుమరంభీమ్ అసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ వచ్చాక పేదల బతుకుల గురించి ఆలోచించి చాలా కార్యక్రమాలు తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో అడవి ప్రాంతాలు తిరుగుతున్నప్పుడు.. మావా నాటె.. మావా రాజ్.. నా గూడెంలో నా రాజ్యం.. మా తండాలో మా రాజ్యం అని వినిపించేదని, దశాబ్దాలపాటు పోరాటం చేసినా అది సాధ్యం కాలేదని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక మూడు నుండి 4 వేల గిరిజన గూడేలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామన్నారు. కుమరంభీమ్ పేరిట కుమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఉద్యమం సమయంలో మీరంతా సహకరించి తనతో పోరాటంలో ఉన్నారు కాబట్టి తెలంగాణ రాష్ట్రం

వివరాలు 2లో..


# ఖమ్మం గడ్డపై కారు గుర్తు ఉండదు.. బంగాళాఖాతంలో పడేస్తాం

### ఆర్టీసీ బస్సులు ఇస్తామని చెప్పి.. ఆ తర్వాత వెనక్కి తగ్గారు: రేవంత్ రెడ్డి

### భట్టి పీపుల్స్ మార్చ్ తెలంగాణ సమాజం కోసమన్న టీపీసీసీ చీఫ్

### పాదయాత్రలో చూసిన సమస్యలు, వాటి పరిష్కారమే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అని వ్యాఖ్య


### బస్సులు ఇచ్చినా ఇవ్వకపోయినా సొంత వాహనాల్లో సభకు రావాలని పిలుపు



హైదరాబాద్(శుభ తెలంగాణ): మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కాంగ్రెస్ కోసం కాదని, తెలంగాణ సమాజం కోసమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పేరుతో సీఎం కేసీఆర్ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని, ఈస్ట్‌మన్ కలర్ లో ప్రజలకు చూపిస్తున్న భ్రమలను మల్లుభట్టి ఈ పాదయాత్ర ద్వారా ప్రజల దృష్టికి తెచ్చారన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో చూసిన సమస్యలు, వాటి పరిష్కారమే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఉంటుందన్నారు. ఆయన శుక్రవారం ఖమ్మం జిల్లా తల్లంపాడులో భట్టిని కలిశారు.

వివరాలు 2లో..

# రాజీనామా లేఖను తనకు తానే చింపేసుకున్న సీఎం



హైదరాబాద్(శుభ తెలంగాణ): మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బైరెన్ సింగ్ తన రాజీనామా నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. బైరెన్ సింగ్ రాజీనామా చేయొద్దని కోరుతూ ఆయన ఇంటి ముందుకు వేలాది సంఖ్యలో ప్రజలు, మహిళలు

వివరాలు 2లో..

# తొమ్మిదేళ్ల తెలంగాణపై ప్రత్యేక తపాలా కవర్

### రూపొందించిన తెలంగాణ తపాలా సర్కిల్

### విడుదల చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### బౌద్ధ వారసత్వ ప్రాంతం- భావపూర్ కుర్రుపై పోస్టు కార్డుల సెట్ కూడా విడుదల



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లయిన సందర్భంగా తెలంగాణ తపాలా సర్కిల్ రూపొందించిన ప్రత్యేక కవర్ ను కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శుక్రవా రం ఉదయం హైదరాబాద్ లో విడుదల చేశారు. అలాగే రాష్ట్రంలో బౌద్ధ వారసత్వ ప్రాంతం-

వివరాలు 2లో..

# అవును.. మేము కుటుంబ రాజకీయాలు చేస్తున్నాం

### డీఎంకే కుటుంబ రాజకీయాలు నడుపుతోందన్న మోదీ

### పార్టీలోని సభ్యులందరం కుటుంబ సభ్యుల్లా మెలుగుతామన్న స్టాలిన్

### కరుణానిధి కుటుంబం అంటే రాష్ట్ర ప్రజలేనన్న సీఎం



హైదరాబాద్(శుభ తెలంగాణ): తమిళనా డులో డీఎంకే కుటుంబ రాజకీయాలను నడుపుతో ందని ప్రధాని మోదీ చెప్పడం అక్షరాలా నిజమని ఆ పార్టీ అధినేత, ముఖ్య మంత్రి స్టాలిన్ అన్నారు. డీఎంకేలోని సభ్యులంతా ఒక కుటుంబంలా మెలుగుతూ రాజకీయాలు చేస్తున్నామనే విషయాన్ని

వివరాలు 2లో..

# రేపు రాహుల్ సభ సక్సెస్ చేస్తాం..

### సీఎం కేసీఆర్ కు పొంగులేటి సవాల్..!



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జూలై 2వ తేదీన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఖమ్మం లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అయితే ఈ సభ కోసం దాదాపు 5 లక్షల మంది ప్రజలను

వివరాలు 2లో..

# సాయుధ తిరుగుబాటు నేపథ్యంలో ప్రధానిమోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఉక్రెయిన్ యుద్ధం, సాయుధ తిరుగుబాటు నేపథ్యంలో ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీతో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ టెలిఫోన్ లో సంభాషించారు. ఈ సందర్భంగా తిరుగుబాటు గురించి ఇరువురు నేతలు సంభాషించారు. ఏ రకంగా తిరుబాటును పరిష్కరించారే వివరాలను పుతిన్, మోడీకి వివరించినట్లు క్రెమ్లిన్ తెలిపింది. ఉక్రెయిన్ చుట్టుపక్కల పరిస్థితి గురించి నేతలు మాట్లాడారు. గత శనివారం రష్యాలో కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్, దాని చీఫ్ ప్రిగోజిన్ రష్యాకు వ్యతిరేకంగా తిరుగుబాటు లేవనెత్తాడు. ఆ తరువాత బెలారస్ మధ్యవర్తిత్వంతో తిరుగుబాటుదారులు వెనక్కి తగ్గారు. ప్రిగోజిన్ రష్యాను వదిలి బెలారస్ వెళ్లారు. శాంతిభద్రతలను

వివరాలు 2లో..

# గోమాతను వధిస్తుంటే చూస్తూ ఊరుకుంటారా? ప్రశ్నించిన వారిని అరెస్ట్ చేస్తారా?



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సం జయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. బక్రీద్ సందర్భంగా ధర్మపురిలో నిన్న (గురువారం) పట్టపగలే అందరూ చూ స్తుండగా గోమాతను వధించిన కేసులో బాధ్యుడైన కౌన్సిలర్ పై కేసు నమోదు

వివరాలు 2లో..

# పోడు పోరు కేసులు ఎత్తేస్తం

- మొదటి పేజి తరువాయి

వచ్చిందన్నారు. వర్షాకాలం వచ్చిందంటే మంచం పట్టిన మన్యం అంటూ ఒకప్పుడు పేపర్‌లో వార్తలు వచ్చేవని, అంటురోగాలతో ఆదిలాబాద్ అడవిబిడ్డలు సతమతమయ్యేవారని, ఇప్పుడు ఆ దుస్థితి లేదన్నారు. మిషన్ భగీరథ ద్వారా మంచి నీళ్లు తెచ్చుకున్నామని, వైద్య వ్యవస్థను బాగుచేసుకున్నామని, అందుకే ఇవాళ మన్యం మంచం పట్టే సమస్య లేదన్నారు. తెలంగాణ వచ్చాక పేదల బతుకులను ఆలోచించి చాలా కార్యక్రమాలు తీసుకొచ్చామన్నారు. ఒక్క కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాల్లోనే 47వేల ఎకరాలకు గిరిజన పోడు పట్టాలు ఇస్తున్నామన్నారు. రేపటి నుండి మీ మంత్రి, ఎమ్మెల్యేలు ఈ 47వేల ఎకరాల భూమిని అందిస్తారన్నారు. రానున్న మూడు రోజుల్లో పట్టాలు అందుతాయన్నారు. పట్టాలు అందడంతో పాటు అందరు రైతులకు వచ్చినట్టుగా పోడు పట్టాలు పొందినవారికి ఈ ఫసల్ నుండే రైతుబంధు వస్తుందన్నారు. పోడుభూములకు సంబంధించి గిరిజన బిడ్డల మీద గతంలోని కేసులు అలాగే పెట్టి, మరోవైపు పట్టాలు ఇస్తే కుదరదని, అందుకే ఆ కేసులను ఎత్తివేస్తామని, వారిపై ఇక కేసులు ఉండవన్నారు.

**ధరణి వల్లే రైతుబంధు, రైతుబీమా : కేసీఆర్**

ధరణి వల్లే రైతుబంధు, రైతుబీమా వస్తున్నాయన్నారు సీఎం కేసీఆర్. కాంగ్రెస్ నేతలు ధరణి తీసేస్తామంటూ అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. ధరణి తీసేస్తే మళ్లీ లంచగొండుల రాజ్యమేలుతారని చెప్పారు. ఆసిఫాబాద్ లో సీఎం కేసీఆర్ ప్రగతి నివేదన సభలో లో మాట్లాడారు. ధరణి ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ధరణి లేకపోతే పట్టా ఇవ్వడానికి ఆరు నెలలసమయం పడుతుందన్నారు. రైతు చనిపోతే ధరణి వల్ల రూ.5లక్షల బీమావస్తుందన్నారు.

ఒక్క ఆసిఫాబాద్ జిల్లాలోనే 47 వేల పోడు పట్టాలు ఇచ్చామని కేసీఆర్ అన్నారు. అంతేగాకుండా పోడు రైతులకు ఈ పంట నుంచే రైతుబంధు ఇస్తున్నామని చెప్పారు. రాబోయే రెండు మూడు నెలల్లో అన్ని భూములకు త్రిఫేజ్ కరెంట్ ఇస్తామన్నారు. పోడు రైతులపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆసిఫాబాద్ లో 3 నుంచి 4 వేల గూడాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలను చేశామన్నారు కేసీఆర్. తెలంగాణ వచ్చాక గిరిజన,తండా ప్రాంతాలను అభివృద్ధి చేశామని చెప్పారు. తెలంగాణ వచ్చింది కాబట్లే ఆసిఫాబాద్ జిల్లా వచ్చిందన్నారు. మిషన్ భగీరథ ద్వారా మన్యంకు మంచినీళ్లు అందించామని తెలిపారు. నాగమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా మార్చుతామన్నారు.

ంతెలంగాణ పథకాలు కావాలని మహారాష్ట్ర ప్రజలు అడుగుతున్నారని చెప్పారు కేసీఆర్. దేశంలో 24 గంటల ఫ్రీ కరెంట్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణనేనన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోని 335 గ్రామ పంచాయతీలకు రూ. 10లక్షల చొప్పున మంజూరు చేస్తున్నామన్నారు.. కాగజ్ నగర్ మున్సిపాలిటీ ,ఆసిఫాబాద్ మున్సిలలిటీలకు ప్రత్యేకంగా రూ.25 కోట్ల చొప్పున మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. వార్ధానదిపై బ్యారేజీ నిర్మించి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని తెలిపారు.

# ఖమ్మం గడ్డపై కారు గుర్తు ఉండదు.. బంగాళాఖాతంలో పడేస్తం

- మొదటి పేజి తరువాయి

అనంతరం మాట్లాడుతూ... ఖమ్మంలో జన గర్జన సభ ఏర్పాట్లపై సమీక్షించేందుకు వచ్చామని, సభ ఏర్పాట్లపై భట్టి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామన్నారు. జూలై 2న జరిగే సభకు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వస్తున్నారని, ఖమ్మం వేదికగా కాంగ్రెస్ ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తోందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా సభకు కార్యకర్తలు తరలి వస్తారన్నారు. ఈ సభ ఏర్పాట్లను పొంగులేటి పకడ్బందీగా చూస్తున్నారన్నారు.

సభ కోసం పొంగులేటి ఆర్టీసీ బస్సులను అడిగారని, మొదట బస్సులు ఇస్తామని చెప్పిన ఆర్టీసీ అధికారులు, ఆ తర్వాత ఇవ్వలేమని చెబుతున్నారని ఆరోపించారు. బస్సులు ఇచ్చినా ఇవ్వకపోయినా సొంత వాహనాల్లో సభకు రావాలని, ఖమ్మం సభ విజయవంతం కాకుండా ఎవరూ అడ్డుకోలేరన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభను మించేలా కాంగ్రెస్ సభను పొంగులేటి నిర్వహిస్తారని, బీఆర్ఎస్ నేతలు కావాలంటే సభలో తలలు లెక్కపెట్టుకోవచ్చునన్నారు. ఖమ్మం సభ నుండే బీఆర్ఎస్ ప్రభుత్వానికి సమాధి కడతామన్నారు.

ఖమ్మం సభ నుంచే బీఆర్ఎస్ కు సమాధి కడ్తామన్నారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఖమ్మం గడ్డపై కారు గుర్తు ఉండదని.. బంగాళాఖాతంలో పడేస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో పదికిపది సీట్లు గెలుస్తామన్నారు రేవంత్. ఈ సారి పువ్వాడ అజయ్ గెలవడం అసాధ్యమన్నారు . జూలై 2న ఖమ్మంలో జనగర్జన సభను విజయవంతం చేసి తీరుతామన్నారు. సభకు డబ్బులు కట్టి బస్సులు అడిగితే ఇవ్వట్లేదన్నారు. ఎవరు అడ్డుకున్నా తొక్కుకుంటూ సభకు రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు రేవంత్. ఇంటలిజెన్స్ అధికారులు వీడియోలు తీసి కేసీఆర్ కు పెట్టాలని చెప్పారు. జూలై 2న ఢిల్లీ ఖమ్మం వైపు చూస్తుందన్నారు. ఖమ్మం జిల్లాకు భట్టి విక్రమార్క, రేణుక రెండు కళ్లని.. పొంగులేటి మూడో కన్ను అని అన్నారు రేవంత్. పొంగులేటికి వ్యాపారులున్నాయి కాబట్టి బీజేపీలో చేరుతారనుకున్నానని కానీ.. అభిమానులు, అనుచరుల కోరిక మేరకు కాంగ్రెస్ లో చేరుతున్నారని చెప్పారు రేవంత్. పొంగులేటి కాంగ్రెస్ లో చేరుతున్నారనే కేసీఆర్ ప్రగతి భవన్ నుంచి కదిలారని అన్నారు. భట్టి విక్రమార్కఆదిలాబాద్ నుంచి వెయ్యి కిలోమీటర్లు నడిచారని అందుకే కేసీఆర్ పోడు పట్టాలు పంపిణీ చేస్తున్నారని చెప్పారు.

ఈ గవర్న మెంటే శాంపిల్ గవర్నమెంట్ అని.. కేసీఆర్ ది ఆరంభ శూరత్వమన్నారు రేవంత్. సోనియా గాంధీ పుట్టిన రోజున తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని.. మరో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటదన్నారు రేవంత్. అధికారంలోకి రాగానే నూటికి నూరుపాళ్లు ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామన్నారు.

# రేపు రాహుల్ సభ సక్సెస్ చేస్తాం..

- మొదటి పేజి తరువాయి

తరలించేందుకు కాంగ్రెస్ ఏర్పాట్లు చేస్తోంది. అయితే రాహుల్ గాంధీ జన గర్జన సభకు ఆటంకాలు కలిగించేలా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తోందని పొంగులేటి మండిపడ్డారు. సభ కోసం బస్సులు ఇవ్వకుండా ఆ శాఖ మంత్రి కుట్ర రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. బస్సులు అద్దెకు అడుగుతున్నా ఇవ్వకుండా.. నీచాతి నీచమైన కార్యక్రమం చేస్తున్నారని ఆరోపించారు.ఇది %=ుజ% మంత్రి అబ్బ సొమ్ము కాదు.. కేసీఆర్ తండ్రి సొమ్ము కాదని పొంగులేటి అన్నారు. స్వచ్ఛందంగా లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు తమ సొంత వాహనాల్లో కాంగ్రెస్ జనగర్జన సభకు వస్తామని చెబుతున్నారని.. ఎంత మంది పోలీసులు చెక్ పోస్ట్ లు పెట్టిన సభకు జనం వస్తారని పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. అయితే సభకు వచ్చే వారిని టెర్రరిస్ట్ ల్లాగా ప్రభుత్వం చూస్తోందన్నారు. అంతేకాకుండా మంత్రి పువ్వాడ పై పొంగులేటి విమర్శల వర్షం కురిపించారు. సభ జరిగే రోజు ఖమ్మంలో శనివారం నుండి ఆదివారం వరకు తాగు నీరు సరఫరా బంద్ చేయమని లోకల్ మంత్రి ఆదేశాలు ఇవ్వడం సిగ్గు చేటని దుయ్యబట్టారు.


అంతేకాకుండా సీఎం కేసీఆర్ కు పొంగులేటి సవాల్ విసిరారు. %ు=ూ% బదులు %దీ=ూ% ఆవిర్భావ సభను ఇక్కడ ఆర్భాటంగా చేసామని చెప్పుకున్నారని.. %దీ=ూ% ఆవిర్భావ సభ కన్నా ఘనంగా తెలంగాణ జనగర్జన సభను విజయవంతం చేస్తామన్నారు. ఒక్క అడుగు కూడా వదలకుండా జూలై 2న రాహుల్ సభను సక్సెస్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## తొమ్మిదేళ్ల తెలంగాణపై ప్రత్యేక తపాలా కవర్

- మొదటి పేజి తరువాయి

భావపూర్ కుర్రుకు సంబంధించిన పోస్టు కార్డుల సెట్ ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తపాలా సిబ్బంది సేవలను కొనియాడారు. దేశంలో మారుమూల ప్రాంతాల్లో పౌర సేవలు అందించేలా తపాలా కార్యాలయాలను కేంద్ర ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని అన్నారు. తపాలా వ్యవస్థను ఆధునికీకరించినట్లు చెప్పారు. తపాలా సేవలకు తోడుగా పాసుపోర్ట్, ఆధార్, బ్యాంకింగ్ వంటి రంగాల్లో పలు సేవలను తపాలా విభాగానికి విస్తరించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

# వైరల్: 'ప్రెస్ మీట్' పేరుతో మోడీ పై కొత్త అస్త్రం




దేశ ప్రధానిగా వ్యవహరించే వ్యక్తి.. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా చెప్పే మీడియాకు అంతో ఇంతో బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు.. తాము చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించటం మామూలే. అదే సమయంలో ప్రజల నుంచి వచ్చే సమస్యలు.. వారి సందేహాలు.. ప్రభుత్వం చేస్తున్న తప్పుల గురించి పాత్రికేయులు ప్రశ్నలు అడగటం.. వాటికి వివరణతో పాటు.. విధానాల పరంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సంబంధించిన సందేహాలకు సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత దేశ ప్రధానికి ఉండటం తప్పేం కాదు.

ప్రజల తరఫు.. ప్రజల కోసం.. ప్రజలు ఎదుర్కొన్న ప్రతినిధిగా బదులు ఇవ్వాల్సిన అవసరాన్ని ప్రధాని నరేంద్ర మోడీ మిస్ అవుతున్నారా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. దేశ ప్రధానమంత్రులుగా వ్యవహరించిన వారంతా కాస్త తక్కువగానో.. ఎక్కువగానో.. మీడియాతో భేటీ కావటం.. వారితో సమాచారాన్ని షేర్ చేసుకోవటం మామూలే. అందుకుభిన్నంగా మీడియాను దగ్గరకు రానివ్వని ప్రధానమంత్రి ఎవరైనా ఉన్నారంటే.. మొదటగా వినిపించే పేరు నరేంద్ర మోడీ. ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు తొమ్మిదేళ్లు దాటిపోయింది. మరో తొమ్మిది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు కూడా వచ్చేస్తున్నాయి. ఇంత కాలానికి కూడా ప్రధాని మోడీ ఒక్కటంటే ఒక్క ప్రెస్ మీట్ పెట్టకపోవటం ఏమిటి? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నుంచి మోడీకి ముందు ప్రధానిగా పదేళ్లు వ్యవహరించిన మన్మోహన్ సింగ్ వరకు అందరూ ప్రెస్ మీట్లు పెట్టిన వారే కనిపిస్తారు. అత్యధికంగా దివంగత రాజీవ్ గాంధీ 319 మీడియా భేటీలు జరిపితే.. తర్వాతి స్థానంలో ఆయన తల్లి ఇందిరా గాంధీ 218 మీడియా సమావేశాల్ని నిర్వహించినట్లుగా చెబుతున్నారు. దీనికి సంబంధించిన వైరల్ పోస్టు ఒకటి హడావుడి చేస్తోంది. మోడీ మాటలకు.. చేతలకు మధ్య అంతరాన్ని తాజా పోస్టు ప్రశ్నించేలా ఉంది. ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టి తొమ్మిదేళ్లు దాటిన తర్వాత కూడా ఒక్కటంటే ఒక్క ప్రెస్ మీట్ పెట్టకపోవటాన్ని పలువురు తప్పు పడుతున్నారు దేశ ప్రధానులుగా వ్యవహరించిన వారిలో నెహ్రూ తర్వాత అతి తక్కువగా ప్రెస్ మీట్లు పెట్టింది స్వర్గీయ పీవీ నర్సింహారావు మాత్రమే. ఆ తర్వాతి స్థానంలో మెరార్జీ దేశాయ్ నిలుస్తారు. ఖాతా తెరవని మోడీ తర్వాత ఈ ముగ్గురు ప్రధానులు మీడియా భేటీల్ని తక్కువగా ఏర్పాటు చేయటం కనిపిస్తుంది. ఎందుకిలా? అంటే.. సమాధానం ఉండదు. ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలంగా నమ్మే వారు ఎవరైనా మీడియాతో వీలైనంత సన్నిహిత సంబంధాల్ని ఏర్పాటు చేసుకోవటం కనిపిస్తుంది. అందుకు భిన్నంగా మోడీ తీరు ఉందన్న విమర్శలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. విశ్వ గురవ్వుగా పొగిడించుకునే మోడీ.. మీడియా భేటీలను ఎందుకు స్కిప్ చేస్తారన్న ప్రశ్నకు ఇవాల్టి రోజున కాకున్నా.. ఫ్యూచర్ లో సమాధానం ఇవ్వాల్సిన ఉంటుందన్నది మర్చిపోకూడదు.

## అవును.. మేము కుటుంబ రాజకీయాలు చేస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

అంగీకరిస్తున్నానని చెప్పారు. పార్టీలోని సభ్యులందరం కుటుంబ సభ్యుల్లా మెలుగుతామని అన్నారు. డీఎంకే వ్యవస్థాపకులు అన్నాదురై పార్టీలోని అందరినీ తమ్ముడూ అని సంబోధించేవారని... కరుణానిధి కూడా తోబుట్టువులారా అని పిలిచేవారని చెప్పారు. కరుణానిధి కుటుంబం అంటే రాష్ట్ర ప్రజలేనని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న మణిపూర్ లో గత 50 రోజులుగా హింసాకాండ జరుగుతున్నా మోదీ అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని విమర్శించారు. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామని మోదీ ప్రకటించడం కూడా మతం, కులం పేరుతో ఘర్షణలు జరిగేందుకేనని చెప్పారు.

## కోర్టులో సీబీఐ సప్లిమెంటరీ చార్జిషీట్

- మొదటి పేజి తరువాయి

వివేకా హత్య కేసుపై విచారణ జరిగింది. నిందితులు భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలను చంచల్‌గూడ జైలు నుంచి సీబీఐ కోర్టుకు తరలించారు. నిందితుల రిమాండ్ గడువు ముగియడంతో వారిని న్యాయస్థానంలో హాజరుపరిచారు.మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి 2019 మార్చి 14న హత్యకు గురయ్యారు. ఈ హత్య కేసును సీబీఐ విచారిస్తుంది.

## రాజీనామా లేఖను తనకు తానే చింపేసుకున్న సీఎం

- మొదటి పేజి తరువాయి

తరలివచ్చారు. రాజీనామా చేయొద్దని నినాదాలు చేశారు. గవర్నర్ నివాసానికి వెళ్లే మార్గాన్ని దిగ్బంధించారు. ప్రజలు, మహిళల అభీష్టం మేరకు సీఎం పదవికి రాజీనామా చేయాలన్న నిర్ణయాన్ని బైరెన్ సింగ్ ఉపసంహరించుకున్నారు. అంతేకాకుండా రాజీనామా లేఖను చింపేశారు. దీంతో ప్రజలు, మహిళలు సంబరాలు చేసుకున్నారు.

**నైతిక బాధ్యతతో..**

మణిపూర్?లో గత రెండు నెలల నుంచి హింసాత్మక సంఘటనలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో హింసాత్మక వాతావరణాన్ని సీఎం బైరెన్ సింగ్ సరిగ్గా హ్యాండిల్ చేయలేకపోయారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 60 రోజులు గడుస్తున్నా..అక్కడ అల్లర్లను అదుపు చేయలేకపోయారని బైరెన్ సింగ్ పై విపక్షాలు మండిపడ్డాయి. ఈ క్రమంలోనే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. ముఖ్యమంత్రి ఎన్ బిరేన్ సింగ్ రాజీనామా చేయబోతున్నారనే వార్తలు వచ్చాయి. ఈ వార్తలకు బలం చేకూరుస్తూ..జూన్ 30వ తేదీ బైరెన్ సింగ్ గవర్నర్ అనసూయ ఉకియా అపాయింట్ మెంట్ తీసుకున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న హింసను అణచివేయడంలో విఫలం అయినందున నైతిక బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి మద్దతుగా పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు జూన్ 30వ తేదీ శుక్రవారం నుపి లాల్ కాంప్లెక్స్ వద్దకు చేరుకుని రాజీనామా చేయవద్దని బిరేన్ సింగ్‌ను కోరారు.

**అల్లర్లు..100 మంది మృతి**

మణిపూర్ రాష్ట్ర జనాభాలో 53 శాతం ఉన్న మెయిటీలను షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చడం గురించి పరిశీలించాలని మణిపూర్ హైకోర్టు ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడంతో కుకీ తదితర తెగలవారు మే నెల నుంచి హింసాత్మక నిరసనలకు దిగారు. రెండు నెలలుగా మణిపూర్ అల్లర్లతో అట్టుడికిపోతోంది. జూన్ 29వ తేదీ కూడా మరోసారి హింస ప్రజ్వరిల్లింది. భద్రతా దళాలకు, మిలిటెంట్లకు మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించారు. ఐదుగురు గాయపడ్డారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్ప వాయువు ప్రయోగించారు. దీంతో మణిపూర్ అల్లర్లలో ఇప్పటి వరకు 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది గాయపడ్డారు.

**అల్లర్లపై ఆల్ పార్టీ మీటింగ్..**

మరోవైపు మణిపూర్ అల్లర్లపై చర్చించేందుకు కేంద్రహోం మంత్రి అమిత్‌షా ఢిల్లీలో ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి శరద్ పవార్ హాజరు కాలేదు. అయితే ఎన్సీపీ తరపున జనరల్ సెక్రటరీ నరేంద్ర వర్మ, మణిపూర్ ఎన్‌సీపీ చీఫ్ సోరన్ ఇబోయమా సింగ్ హాజరయ్యారు. కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, మేఘాలయా ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా, ఆప్ లీడ్ సంజయ్ సింగ్ పాల్గొన్నారు.

## సాయుధ తిరుగుబాటు నేపథ్యంలో ప్రధానిమోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

- మొదటి పేజి తరువాయి

పరిరక్షించడానికి, దేశంలో స్థిరత్వం మరియు పౌరుల భద్రతను నిర్ధారించడానికి రష్యా నాయకత్వం యొక్క నిర్ణయాత్మక చర్యలకు నరేంద్ర మోడీ మద్దతు తెలిపినట్లు క్రెమ్లిన్ వర్గాలు తెలిపాయి. వీటితో పాటు ఈ ఏడాది భారత్ షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్ సీ ఓ), జీ–20 సమావేశాలకు అధ్యక్షత వహిస్తోంది. ఈ రెండు ప్రతిష్టాత్మక సదస్సులకు భారత్ వేదిక కానుంది. వీటిపై కూడా పుతిన్, మోడీ చర్చించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధం గురించి మాట్లాడారు.

## మోదీ ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతికి ఉద్ధవ్ థాకరే మద్దతు

- మొదటి పేజి తరువాయి

వివాహం, విడాకులు, వారసత్వం, దత్తత, భరణం తదితర అంశాల్లో దేశ ప్రజలందరికీ.. కుల, మతాలకు అతీతంగా ఒకే చట్టం వర్తింపజేసే ఉమ్మడి పౌర స్మృతి ప్రతిపాదనపై ఓ వైపు రాజకీయ దుమారం రేగుతుండగా, మరోవైపు నరేంద్ర మోదీకి మద్దతు పలుకుతున్న పార్టీల సంఖ్య పెరుగుతోంది. ఎన్డీయేను మినహాయిస్తే... మోదీ వ్యతిరేక కూటమిలోని కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే మద్దతును ప్రకటించింది. తాజాగా ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన కూడా ఉమ్మడి పౌర స్మృతికి దాదాపు జై కొట్టింది.తమ పార్టీ విధానం ఎప్పుడూ ఉమ్మడి పౌర స్మృతికి అనుకూలంగానే ఉంటుందని, అయితే ఇందుకు సంబంధించి డ్రాఫ్ట్ వచ్చిన తర్వాత తుది నిర్ణయం ఉంటుందని సంజయ్ రౌత్ ప్రకటించారు. ఈ బిల్లును ఎప్పుడు ప్రవేశపెట్టినా తమ పార్టీ మద్దతు ఇస్తుందని మరో నేత ఆనంద్ తెలిపారు. అన్ని భాగస్వామ్య పక్షాలతో విస్తృత సంప్రదింపుల ద్వారా ఉమ్మడి పౌర స్మృతి బిల్లుపై కేంద్రం ఏకాభిప్రాయాన్నితీసుకు రావాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఇదివరకే కోరింది.

## గోమాతను వధిస్తుంటే చూస్తూ ఊరుకుంటారా? ప్రశ్నించిన వారిని అరెస్ట్ చేస్తారా?

- మొదటి పేజి తరువాయి

చేయకపోవడం దుర్మార్గమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. పోలీస్ స్టేషన్ లో ఈ విషయంపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోగా, ఆందోళన చేసిన వారినే అరెస్ట్ చేయడం అన్యాయమని మండిపడ్డారు. గోమాతను వధించడాన్ని నిరసిస్తూ ధర్మపురి ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించడం హర్షణీయమని.. స్వచ్ఛందంగా బంద్ పాటించిన వారిని పోలీసులు భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా ప్రశ్నించిన వారిని అరెస్ట్ చేయడం సహించరాని విషయమని ఫైర్ అయ్యారు. గోమాతను వధించడం చట్టరీత్యా నేరమని తెలిసినప్పటికీ చట్టాన్ని అమలు చేయకపోవడం కేసీఆర్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని బండి సంజయ్ అన్నారు. తాను నిఖార్సైన హిందువునని పదేపదే చెప్పుకునే కేసీఆర్ ఎందుకు ఈ విషయంపై స్పందించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే అమాయకులపై పెట్టిన నాన్ బెయిలెబుల్ కేసులను ఉపసంహరించుకోవాలని.. అరెస్ట్ చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రేపు తానే స్వయంగా ధర్మపురి రావడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఆ తరువాత జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

## గ్రామ సచివాలయం,ఆర్ బి కె,హెల్త్ సెంటర్ ప్రారంభించిన జెడ్పీ ఛైర్పర్సన్ బుచేపల్లి వెంకాయమ్మ,సుధాకర్ బాబు



**శుభ తెలంగాణ :**సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచాయని జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్ బుచేపల్లి వెంకాయమ్మ,ఎం ఎల్ ఏ సుధాకర్ బాబు పేర్కొన్నారు. మండలంలో వేములపాడు గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించి రైతు భరోసా కేంద్రం భవనం, రూ.17.50 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ని శుక్రవారం ప్రారంభించారు.బూచేపల్లి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు అందించడమే కాకుండా ఎక్కడికక్కడే సమస్యలు పరిష్కరిస్తున్నామని వివరించారు. జగనన్న వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు ఇంటి వద్దనే పారదర్శక పాలన అందించి పేదల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. రైతు భరోసా కేంద్రాలు రైతుల అభివృద్ధికి, సంక్షేమానికి చిరునామాగా, దిక్సూచిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడంలో వలంటీర్లతో పాటు గృహ సారథులు, గ్రామ కన్వీనర్ల పాత్ర కీలకమని అన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు మంజూరు కావాలంటే మండల కార్యాలయాలు, అధికారులు, నేతల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వలంటీర్ల ద్వారా జగనన్న మెరుగైన పాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ,మండల కన్వీనర్,సచివాలయం కన్వీనర్,గృహ సారథులు,ఎంపిడిఓ,ఎం ఆర్ ఓ,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేస్తున్న హొంగార్డుకు ఘన సన్మానం



**శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా కొమరోలు పోలీస్ స్టేషన్ లో హొంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సూరేపల్లి కృష్ణ శుక్రవారం పదవి విరమణ చేయనున్నారు.పదవీ విరమణ చేస్తున్న హొంగార్డు కృష్ణను ఆయన సతీమణిని ఎస్ఐ సుబ్బరాజు,ఏఎస్ఐ గోపాలకృష్ణ మరియు పోలీసు సిబ్బంది ఘనంగా సన్మానించారు. 22 సంవత్సరాల పాటు హొంగార్డుగా విధులు నిర్వహించిన కృష్ణను ఎస్సై సుబ్బరాజు అభినందిస్తూ కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయం ప్రారంభం:సురేష్



**శుభ తెలంగాణ :** గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆ గ్రామానికి గుడి, బడి లాంటి పవిత్ర ప్రదేశాలని రాష్ట్ర పురపాలక పట్టాభివృద్ధిశాఖ మంత్రి అధిమూలపు సురేష్ పేర్కొన్నారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా మొక్కుకోవడానికి గుడికి వెళ్లినట్లే, ఇప్పుడు ఏ సమస్య వచ్చినా సచివాలయాలకు, రైతు భరోసా కేంద్రాలకు వెళ్తున్నారని అన్నారు. అందువల్లే వీటికి గ్రామాల్లో గుడి, బడితో సమానమైన ప్రాముఖ్యత ఏర్పడిందన్నారు. త్రిపురాంతకం మండలంలోని దూపాడు గ్రామంలో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను మంత్రి సురేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, స్రచివాలయాల్లో సుమారు 10 మంది సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు నిరంతరం ప్రజలకు సేవ చేసేందుకు అందుబాటులో ఉంచామని చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జులై 1 నుంచి 11 రకాల దవపత్రాలను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు ఇంటింటికీ వచ్చినప్పుడు తమకు కావాల్సిన సర్టిఫికేట్లు కోసం ధరఖాస్తు చేయాలని సూచించారు. సచివాలయ వ్యవస్థ పనితీరుపై ప్రశ్నించారు. గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ,జెడ్పీ టీసి, కన్వీనర్, పలువురు నేతలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి:మధు



**బేస్తవారిపేట శుభ తెలంగాణ :**మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లు నిర్మించుకున్న వారు, ప్రభుత్వం ద్వారా స్థలాలు పొందిన వారు గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధు కోరారు.శుక్రవారం బేస్తవారిపేట మండలం నేకున్నాంబాధ్ పంచాయతీ పరిధిలోని స్థానిక చింతలపాలెం ఎస్సీ కాలనీలో గృహ నిర్మాణం పట్ల ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు.దేశంలోని ఏ రాష్ట్రంలోనూ చేపట్టని విధంగా రాష్ట్రంలో స్వంత ఇల్లు లేని నిరుపేద కుటుంబ ఉండకూడదనే ఆశయంతో పేదలకు పెద్ద ఎత్తున గృహాలను అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నవరత్నాల కార్యక్రమంలో భాగంగా నిరుపేదలందరికీ స్వంత గృహాలు అందిస్తానన్న హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని ఇటువంటి సదవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. అలానే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదలైన రూ.20000 లను ఉపయోగించి తమ యొక్క గృహ నిర్మాణాన్ని మరలా ప్రారంభించాలని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కరూ గృహం లేకుండా ఉండకూడదనే సదుద్దేశ్యంతో అందరి మేలు కోరి ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని ఎటువంటి అడ్డంకులు లేకుండా త్వరగా పూర్తి చేయాలని కోరారు.మీకు గృహ నిర్మాణ విషయంలో ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందుతాయి అని తెలిపారు.అలానే గృహ నిర్మాణం ప్రారంభించకుండా ఉన్న వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారి యొక్క సమస్యలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మీకు కావలసిన సామాగ్రి మొత్తం ప్రభుత్వం అందిస్తుందని మీరు కూడా త్వరగా గృహ నిర్మాణం ప్రారంభించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాలంటీర్లు హాజరయ్యారు.

# కంగ్టి నూతన సిఐ హన్మంత్ ను సన్మానం చేసిన

### మండల ఎస్టి సెల్ అధ్యక్షులు జీవన్



**శుభ తెలంగాణ :**(సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైనలోని సిఐ కార్యాలయం లో మారు మూల ప్రాంతని కి వచ్చిన సిఐ %+%. హన్మంత్ ను శుక్రవారం రోజు మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో సన్మానం చేసి ఇక్కడ గిరిజనల గురించి వివరించారు, కొందరికి చట్టం గురించి తెల్వక చిన్న చిన్న తప్పులు జరగుతున్నాతాయని వారి సమస్య లకు అవగాహనా కల్పించాలని వారు కోరారు అనంతరం సిఐ మాట్లాడుతూ
తప్పకుండ ప్రజల కు అందుబాటులో ఉంటానని చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహనా కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమం కంగ్టి మండల %ూు% సెల్ అధ్యక్షులు జీవన్, తో పాటు పాండు మెంబెర్, గోపాల్ ఉన్నారు.

# రేపటి నుంచి రేషన్ షాపుల్లో గోధుమ పిండి




**శుభ తెలంగాణ ::**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో రేపటి నుంచి రేషన్ షాపుల్లో దశల వారీగా గోధుమ పిండి పంపిణీ చేస్తామని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. పుంగనూరు నియోజకవర్గం నుంచి దీన్ని ప్రారంభిస్తామన్నారు. చిరుధాన్యాలను ప్రోత్సహించేలా రాయలసీమలో పైలెట్ ప్రాజెక్టు కింద రాగులు, జొన్నలు అందిస్తామన్నారు. చిరుధాన్యాల కొనుగోళ్లలో దళారీ వ్యవస్థను నిర్మూలిస్తామని.. రైతుల నుంచి న్యాయమైన ధరకు కొనుగోలు చేస్తామని చెప్పారు.

# ప్రజాధనంతో నిర్మించిన పార్కును వెంటనే ప్రారంభించాలి.....

## కాప్రా సర్కిల్ డెవలప్మెంట్ ఫోరం...



**మేడ్చల్/ కాప్రా జూన్30 (శుభ తెలంగాణ ప్రతినిధి శ్రీనివాస్)**కాప్రా డివిజన్ చర్లపల్లి సర్కిల్లో ని ఈసీ నగర్ లో రూ.1.37 కోట్ల మున్సిపల్ నిధులతో నిర్మించిన పార్కుని వెంటనే ప్రారంభించాలని కాప్రా సర్కిల్ డెవలప్మెంట్ ఫోరం డిమాండ్ చేసింది.శుక్రవారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కలిసి పార్క్ ను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులో తేవాలని కాప్రా సర్కిల్ డెవలప్మెంట్ తరఫున వినతిపత్రం సమర్పించారు.ఈ సి నగర్ లో జెన్ గార్డెన్ మున్సిపల్ పార్క్ నిర్మాణం పూర్తయి చాలా కాలం అయిన దాని ప్రారంభించడానికి మాత్రం అధికారులు ప్రజాప్రతినిధులు ముందుకు రావడం లేదు.ప్రజా ధనంతో నిర్మించిన పార్కుని ప్రజలకు అందుబాటులో తీసుకురావాల్సిన అధికారులు పార్కును ప్రారంభించడానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులని అడగ్గా నిర్మాణం పూర్తి చేయటం వరకే మా పని దానిని ప్రారంభించే పని మాది కాదు అని సమాధానం చెప్పారు.ఈ సందర్భంగా ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ ఈ సి నగర్ కాలనీ మధ్యలో ప్రజలందరికీ అందుబాటులో ఉన్నటువంటి పార్కులో వ్యాయామాలకు సంబంధించిన పరికరాలను, పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు కూడా ఏర్పాటు చేయాలని, ఈ పార్కులోనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు.పార్కు మధ్యలో ఉన్నటువంటి చిన్న చెరువును పూడ్చ లేదు.ఆ చెరువు చుట్టూ ఇనుప రైలింగ్ వేసారే తప్ప కనీసం చెరువుని సుందరీకరణ చేయలేదు.ఆ చెరువులో చెత్తాచెదారం పేరుకుపోయి, పిచ్చి మొక్కలు మొలిచి పురుగు పుట్ర చేరెందుకు అవకాశం కల్పించారు. కావున ఆ చెరువును కూడా వెంటనే పూడ్చాలని లేదా సుంద్రీకరణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి ప్రసాద్, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, డి. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# జివో. 58,59 రావి నారాయణరెడ్డి కాలనీకి వర్తింపజేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం...

### సిపిఐరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి..
### పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్..



**అబ్దుల్లాపూర్మెట్,శుభ తెలంగాణ :**రావినారాయణరెడ్డి కాలనీ ఇండ్లకు జీ.వో 58,59 ను వర్తింపచేసేలా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి! గత 15 సంవత్సరాలుగా స్థిర నివాసం ఉంటూ ఇంటి పన్ను, కరెంటు పన్ను, నల్ల పన్ను చెల్లిస్తున్న రావి నారాయణరెడ్డి కాలనీ వాసులు సుమారు 600 కుటుంబాలు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత కలిగి ఉన్నారని, దరఖాస్తు చేసుకొని ఉన్నారని ఈ దరఖాస్తులను పునఃపరిశీలించి స్థానిక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని, మండల రెవెన్యూ అధికారులకు సూచించాలని కోరుతూ సిపిఐ అబ్దుల్లాపూర్మెట్టు మండలపార్టీఆధ్వర్యంలో 59 ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలో కావేరి ఫంక్షన్ హాల్ లో మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ల్యాండ్ పైన ఎలాంటి కేసు డిస్బ్యూటు లేకపోతే తక్షణమే ఆర్ఎన్ఆర్ కాలనీ ప్రజలకు పట్టాల పంపిణీ కి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,సిపిఐ నాయకులు హరిసింగ్ నాయక్ వేణు,ప్రసాద్ పుల్లయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి పర్వది నంపురస్కరించుకొని ప్రత్యేక పూజలు



**శుభ తెలంగాణ :** :సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలో ని కర్చల్ గ్రామంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా హనుమాన్ మందిర్ ఆలయంలో పాండురంగ స్వామి కి పూజలు చేసి, గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఉండి హనుమాన్ మందిర్ వద్ద ఉపవాస దీక్షలు విరమించి రాత్రి సమయంలో పాండురంగ స్వామిని మదిలో ధ్యానిస్తూ ఖర్చల్ హనుమాన్ భజన మండలి బృందం వారు వినోసోపంగా పాటలు పాడి అలరించారు, ఈ భజన కార్యక్రమంలో పేటి మాస్టర్లు పంచ చంద్ర రెడ్డి మరియు గాజుల సందీప్ కుమార్, తబలా మాస్టర్ దాడువై పవన్ కుమార్, చాకలి శివప్ప, చాకలి బాబు, మాజీ సర్పంచ్ గంప బద్రి ప్రసాద్, ఏమిటి శ్రీశైలం, కమ్మరి వీరన్న, కప్పలు అంజయ్య, చిప్ప రాములు,మంగలి అంజయ్య, మంగలి శ్యామయ్య,ఔట్టికృష్ణ గంప సంగమేశ్వర్, ఏడికి విట్టల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు


## రాచకొండ కమీషనర్ డిఎస్ చౌహాన్ ఐపిఎస్





**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**తెలంగాణ బోనాల పండుగ నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ అధికారులని ఆదేశించారు.
రాచకొండ కమిషనరేట్ పరిధిలో త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ నిర్వహణకు సంబంధించి శుక్రవారం రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఐపీఎస్, నేరెడ్మెట్ లోని కమిషనరేట్ ఆఫీసులో రాచకొండ పోలిస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అధికారులను ఆదేశించారు. అలాగే క్రైం రివ్యు సమావేశం కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. బోనాల పండుగ సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రజల సహకారంతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సున్నితమైన ప్రాంతాలలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సమర్ధవంతమైన సిబ్బందిని బందోబస్తులో ఉంచాలని సూచించారు.
అన్ని ప్రముఖ దేవాలయ ప్రాంగణాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక వేడుకల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో బోనాల వేడుకల సమయంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బోనాల పండుగ జరుపుకోవాలని, తమ చర్యల ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లు చేసే సందర్భంలో తగిన సమర్ధవంతమైన అధికారులకు విధులు అప్పగించాలని సూచించారు. ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఆయా ప్రాంతాల్లో సీసీటీవీల పనితీరును పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. మహిళల పట్ల ఎవరూ అసభ్యకరంగా ప్రవర్తించకుండా, వారు ఎటువంటి వేధింపులకు గురికాకుండా షి టీమ్స్ బృందాలు ఎల్లవేళలా విధుల్లో ఉండాలని సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మత సామరస్యం కాపాడడానికి అవసరమైన అన్ని రకాల చర్యలూ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన క్రైం రివ్యు సమావేశంలో, అన్ని జోన్లలో నేర శాతం తగ్గింపు కోసం చర్యలు చేపట్టాలని, పాత నేరస్తుల మీద నిఘా వేసి ఉంచాలని, వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాచకొండ జాయింట్ సీపీ సత్యనారాయణ, ఐపీఎస్., డిసిపి అభిషేక్ మొహంతి ఐపిఎస్, డిసిపి జానకి ఐపిఎస్, డిసిపి రాజేష్ చంద్ర ఐపిఎస్, డిసిపి గిరిధర్ ఐపీఎస్, డిసిపి అనురాధ ఐపిఎస్, డిసిపి బాలస్వామి, ఐపీఎస్., డిసిపి సాయి శ్రీ, డిసిపి శ్రీ బాల, డిసిపి శ్రీనివాస్, డిసిపి మురళీధర్, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ అడ్మిన్ నర్మద, అదనపు డీసీపీ షమీర్, అదనపు డీసీపీ శ్రీనివాస్, అదనపు డీసీపీ లక్ష్మి, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం మిస్సింగ్ కేసు నమోదు



**శుభ తెలంగాణ :** ఇంటి నుండి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాల్కొండ ఎస్సై కే. గోపి తెలిపిన వివరాల ప్రకారం, నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామానికి చెందిన జోషి రాజేశ్వరి (22) జూన్ 27వ తేదీన హైదరాబాద్ వెళుతున్నానని చెప్పి కిసాన్ నగర్ నుండి బయలుదేరి వెళ్ళింది. అనంతరం తిరిగి ఇంటికి రాలేదు. దీంతో శుక్రవారం బాల్కొండ పోలీస్ స్టేషన్ లో అమ్మాయి తండ్రి శంకర్ రావు జోషి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బాల్కొండ ఎస్సై కే.గోపి తెలిపారు.

## జులై 1 నుండి జులై 31 వరకు మెదక్ జిల్లాలో 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు

జిల్లా ఎస్పి. పి.రోహిణి ప్రియదర్శి ఐ.పి.ఎస్.



**శుభ తెలంగాణ :** మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జులై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీమతి రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్ గారు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని తెలిపినారు

## రాబందుల్ల పీక్కు తింటున్న ప్రైవేట్ విద్యా సంస్థలు: బీఎస్పీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ జక్క యాదగిరి



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలకు అంతే లేదని, వారు ఆడించే ఆట అని, పాడించే పాట అని జక్క యాదగిరి విమర్శించారు. కెసిఆర్ ప్రైవేట్ విద్యాసంస్థలకు ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేస్తామని, కల్లబొల్లి కబుర్లు చెప్పారని అవి ఆచరణలోకి మాత్రం సాధ్యం కాలేదని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రతి విద్యా సంవత్సరానికి తమకు ఇష్టం వచ్చినట్లు ఫీజులు పెంచుతూ పోతున్నారని, ఈ ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల గురించి అడిగే నాధుడు కరువయ్యారని మాట్లాడారు. ప్రతి ఏటా పది శాతం నుండి 30% వరకు ఫీజులు పెంచుతున్నారని, పేద మధ్యతరగతి కుటుంబీకులు ఈ ఫీజులు కట్టలేక, ప్రభుత్వ పాఠశాలలకు పంపించలేక, తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న గాని, ప్రభుత్వానికి పట్టనట్లు, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చే మామూళ్ల మత్తులో తెలంగాణ ప్రభుత్వం మునిగి తేలుతుందన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్ట లేకపోతే, విద్యార్థుల తల్లిదండ్రులకు ఇక ఆత్మహత్యలే దిక్కని అన్నారు. ప్రభుత్వ అధికారులు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి అయిన, వాళ్ల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే చదివేటట్లు చట్టం తీసుకొస్తే గాని ఈ ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాలు ఆగవని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి కట్ల కుమార్, రఘుపతి, కె అనిల్ యాదవ్, ఏ స్వామి, మహేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎల్పీ నేత భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**కాంగ్రెస్ సిఎల్పీ నేత ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జూలై 2 ఖమ్మం లోముగింపు సభకు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా వస్తున్న సందర్భంగా గురువారం రాత్రి భట్టి అన్న ఫోన్ కాల్ చేసి పిలవడంతో శుక్రవారం పాలేరు నియోజకవర్గం తల్లంపాడు గ్రామంలో భట్టి అన్నని మర్యాదపూర్వకంగా ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ, టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి కలిశారు. ఖమ్మం బహిరంగ సభను గురించి చర్చించడం జరిగింది, ఈ సందర్భంగా జులై 2న జరిగే జన గర్జన సభ ఏర్పాట్లను దగ్గరుండి చూసుకోవాలని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున జనాలను సభకు తరలించాలని భట్టి అన్నగారు ఆదేశించడంతో నియోజకవర్గం లోని నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులను, ప్రజలను తీసుకువచ్చి జన గర్జన సభను విజయవంతం చేయడంలో తన వంతు కృషి చేస్తానని దండెం రాంరెడ్డి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కళ్లెం శ్రీధర్ రెడ్డి, సురకంటి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సౌండ్ శ్రీను, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నర్సింగ్, వార్డ్ మెంబర్ కాంటేకర్ రాహుల్, రామ్ సాగర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రేపు బిఎల్ఎఫ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ విస్తృత సమావేశం

**శుభ తెలంగాణ :**బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (%దీూఖీ%) శేరిలింగంపల్లి నియోజకవర్గం స్థాయి విస్తృత సమావేశం రేపు మధ్యాహ్నం రెండు గంటలకు మియాపూర్ డివిజన్ లో ముజఫర్ అహ్మద్ నగర్ లో జరగనున్నది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్ గారు, రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్ లు హాజరు అవుతున్నారు . నూటికి 93% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అలాగే అగ్రవర్ణాల్లోని పేదల పక్షాన ఉండి రాజ్యాధికారాన్ని సాధించడమే దిశగా పనిచేస్తున్న బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాబోయే ఎన్నికలలో శేర్లింగంపల్లి శాసనసభ నియోజకవర్గంలో బహుజన జెండా ఎగరవేసే దిశగా ఈ విస్తృత సమావేశం జరుగుతున్నది.

## పౌర హక్కులపై అవగాహన అవసరం

- ఎస్ఐ సత్యనారాయణ
- చిన్న వయసులో ఆడపిల్లకు పెళ్లిలు చేయకూడదు




**శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గడ్డపు మనోహర్, ఆధ్వర్యంలో పౌర హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్ఐ సత్యనారాయణ, పాల్గొని తడ్కల్ పరిసర గ్రామాల ప్రజలకు పౌర హక్కులను ఉద్దేశించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ అనాదిగా వస్తున్న అంటరానితనాన్ని రూపుమాపడానికి , దళితుల హక్కులు తెలియజేయడానికి, గ్రామంలో ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగడానికి, దళితులపై జరుగుతున్న అత్యాచారాలను, మోసాల ను అరికట్టడానికి ఉద్దేశించిందని, కావున దళితులు మరియు దళిత జాతులు తమ యొక్క హక్కులు, వాటి అమలు తెలుసుకొని , అందరితో కలిసి మెలిసి ఉండాలని, తమపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించాలని తద్వారా దళిత కులాలు మరియు జాతులు అభివృద్ధి పథంలో నడుస్తాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఒక్క సామాన్య పౌరునికి ఒకే రకమైన చట్టం అమలు చేస్తుందని అన్నారు. బాల్యవివాహాలు చేయరాదని సూచించారు. ఆన్లైన్ మోసాలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎవరు మొబైల్ కొచ్చిన ఓటీపీ నెంబర్ చెప్పు మన్న చెప్పకూడదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జాఫర్,రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఆంజనేయులు,ఎంపిటిసి రుక్మిణి బాయి అంబాజీ,ఏఎస్ఐ ఈశ్వర్,జమేదార్ నర్సింలు పోలీస్ కానిస్టేబుల్ ప్రేమ్ సింగ్, సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ గ్రామంలో కాటన్ సెర్చ్



**శుభ తెలంగాణ :మెదక్ జిల్లా** మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కాటన్ సెర్చ్ నిర్వహించినట్లు అల్లాదుర్గం సీఐ జార్జ్ తెలిపారు. మండల పరిధిలోని పాల్వంచ గ్రామంలో శుక్రవారం నాడు తెల్లవారుజామున కాటన్ సెర్చ్ ద్వారా ప్రతి ఇంటినీ పోలీసులు తనిఖీలు నిర్వహించి. శాంతిభద్ర పరిరక్షణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ జార్జ్ మాట్లాడుతూ. గ్రామాలలో శాంతి భద్రతల కోసం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు కాటన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు అలాగే సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను ఆటోలను సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై రమేష్ సరైన పత్రాలు అందజేసి వాహనాలు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం, టేక్మాల్, రేగోడు, ఎస్సైలు, ఏఎస్సై లు హెడ్ కానిస్టేబుల్ లు కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ నగర్ లో కమ్యూనిటీ పోలీసింగ్






**శుభ తెలంగాణ** :నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్కొండ ఏఎస్ఐ శంకర్ గ్రామస్తులకు ప్రధాన రహదారులపై కేజీవీల్ ట్రాక్టర్ నడపవద్దని తెలిపారు. అలాగే రోడ్డు భద్రత గురించి వివరిస్తూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని వాహనానికి సంబంధించి సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది లింగన్న ,నరేష్ ,హొంగార్డ్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో కుమార్ రాగుల కి డాక్టరేట్

**శుభ తెలంగాణ :** కాకతీయ యూనివర్సిటీ గణితశాస్త్ర విభాగం పరిశోధకుడు కుమార్ రాగులకి డాక్టరేట్ లభించింది. ఈ మేరకు కే యు పరీక్షల నియంత్రనాధికారి ప్రొఫెసర్ పి. మల్లారెడ్డి శుక్రవారం నాడు కుమార్ రాగులకి డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. "న్యూమరికల్ మెథడ్స్ ఫర్ ఎ క్లాస్ అఫ్ సింగులర్లీ పట్టర్బుడ్ డిఫరెన్షియల్ డిఫరెన్స్ ఈక్వేషన్స్" అనే అంశంపై కే యు మ్యాథమేటిక్స్ విభాగం, సహాయ ఆచార్యులు డాక్టర్ జి.బి.యస్.ఎల్.సౌజన్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేశారు. జనగామ జిల్లాకు చెందిన కుమార్ రాగుల ప్రస్తుతం రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్, బాసర, గణిత విభాగంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో 6 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియ పరిశోధనా విద్యార్థులు తదితరులు కుమార్ రాగులను అభినందించారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com